## ధరణి రద్దంటే కాంగ్రెస్ ఖతమే..



ఖానాపురం, నవంబర్ 26: ధరణి పోర్టల్ రద్దంటే కాంగ్రెస్ పార్టీ పని ఖతమే. ధరణి జోలికొస్తే రైతులెవరూ ఊరుకోరు. ధరణి వచ్చినప్పటి నుంచే రైతులు తమ భూములకు పట్టాచేయించుకోగలుగుతున్నారు. ఈ పోర్టల్‌తో రెవెన్యూ అధికారులకు తప్పు చేసే అవకాశం లేకుండాపోయింది. వ్యవసాయ భూములకు సైతం విలువ పెరిగింది. కాంగ్రెస్ నాయకులు మళ్లీ అన్నదాతలను దళారీల ఉచ్చులోకి లాగుతున్నారు. పాత పటేల్ పట్వారీ వ్యవస్థ వస్తే భూముల మీద ఎవరికీ నమ్మకం ఉండదు. మళ్లీ రైతుల బతుకులు ఆగమే. గతంలో భూములకు పట్టాలు చేయించుకోవాలంటే పైరవీకారులు, అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు ఎవరి అవసరం లేకుండా అరగంటలో భూములను పట్టాచేయించుకోగలుగుతున్నాం. ధరణిని యదావిధాగా కొనసాగించాలి.

**- బోడ పూలూనాయక్, రైతు, ఖానాపురం**

## మూడు గంటల కరెంట్‌తో ఎవుసం ఎట్లయితది



ఖానాపురం, నవంబర్ 26: మూడు గంటల కరెంటుతో ఎవుసం ఎట్ల ముందుకు సాగుతది. ఇప్పుడు ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తాంది. ఎలాంటి కష్టం లేకుండా పొలాలకు మంచిగా నీళ్లు పారించుకుంటున్నాం. ఇది కాదని కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటు ఇత్తామంటే వాళ్లకు ఓట్లెట్ల ఏత్తాం. కాంగ్రెసోళ్లకు సోయి ఉండే మాట్లాడుతున్నరా?.. 3 గంటల కరెంట్‌తో రోజుకు ఎన్ని ఎకరాలు పారిస్తరు. రేవంత్‌రెడ్డికి ఎవుసం ఎరుకనా. కేసీఆర్ సారు ఎవుసం తెలిసినోడు కాబట్టే రైతుల కష్టాలు గుర్తించి 24 గంటల కరెంటు ఇస్తున్నడు. కాంగ్రెస్ వత్తే మళ్ల కరెంటు కష్టాలే. రాత్రిళ్లు బావుల చుట్టూ తిరగాల్సి వత్తది. కోరి కష్టం తెచ్చుకుంటమా. మళ్ల కేసీఆర్‌నే గెలిపించుకుంటాం. అతడే మా రైతులకు పెద్దదిక్కు.

**- బానోత్ వీరన్న, రైతు, బాలూతండా**



# 'నన్నపునేని'కి సంఘాల మద్దతు

- కారు గుర్తుకు ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానం
- కుల సంఘాలు, యూనియన్లకు అండగా ఉంటా
- నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ తూర్పు అభ్యర్థి, ఎమ్మెల్యే నరేందర్



గిర్మాజీపేట: నరేందర్‌కు ఏకగ్రీవ తీర్మాన ప్రతిని అందజేస్తున్న ఖిలావరంగల్ ముదిరాజ్ సంఘం సభ్యులు

గిర్మాజీపేట/కరీమాబాద్: తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్‌కు పలు సంఘాలు ఆదివారం సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఖిలావరంగల్‌కు చెందిన ముదిరాజ్ కుల సంఘం, విశ్వకర్మ సంఘం నాయకులు, యువ తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్, పండ్ల మార్కెట్ హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు వేర్వేరుగా శివనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివెళ్లారు. అనంతరం ఏకగ్రీవ తీర్మానాలు చేసి ప్రతులను నరేందర్‌కు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో మద్దతు ఇస్తున్న కుల సంఘాలు, యూనియన్ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని, కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బోళ్ల కుమారస్వామి, కన్వీనర్ భిక్షపతి, ప్రధాన కార్యదర్శి దేవ శ్రీనివాస్, కోశాధికారి బయ్యా చిన్న యాదగిరి, విశ్వకర్మ సంఘం పెద్దలు చిట్టిమల్ల రాంభద్రయ్య, కాసుల ప్రతాప్, ఆటో యూనియన్ అధ్యక్షుడు పోలెపాక జడ్సన్, ఉపాధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి అనిల్, కోశాధికారి వినోద్, హమాలీ సంఘం గౌరవాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్, అధ్యక్షుడు టీ రాజయ్య, సభ్యులు కందుల సదయ్య, చెక్క ప్రభాకర్, రాజేశ్వరరావు, సత్యం, మోర్తాల మల్లారి పాల్గొన్నారు. అలాగే, కరీమాబాద్‌లో తూర్పు నియోజకవర్గ కుల బంధువుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ మున్నూరుకాపు బిడ్డగా కుల బాంధువులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు.

**అమరుల త్యాగాలకు గుర్తుగా..**

పోచమ్మమైదాన్/గిర్మాజీపేట/వరంగల్: కొత్తవాడలో అమరవీరుల త్యాగాలకు గుర్తుగా స్తూపాన్ని ఏర్పాటు చేసుకున్నామని నన్నపునేని నరేందర్ అన్నారు. 23వ డివిజన్‌లో శనివారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు, నాయకులు తరలివచ్చి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అలాగే, పోతరాజుల విన్యాసాలు, ఆడబిడ్డల బతుకమ్మలు, బోనాలు, కోలాటాల నడుమ నరేందర్ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతీ సత్యనారాయణ, నాయకులు నీలం రాజ్‌కిశోర్, బొల్లు సతీశ్, చిప్ప వెంకటేశ్వర్లు, బేతి అశోక్, యెలుగం శ్రీనివాస్, దామెర సర్వేశ్, గుడిబోయిన మణి-గోపాల్ రావు, కిశోర్, అరుణ్, ఫక్రోద్దీన్ పాల్గొన్నారు. అంతేకాకుండా ఆదివారం హంటర్‌రోడ్‌లోని గోల్డెన్ అండ్ డైమండ్ ఫంక్షన్ హాల్‌లో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సందర్భంగా నన్నపునేని ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని, రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోమారు ఆశీర్వదించాలని కోరారు.కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ పాలకుర్తి గాయత్రి, జిల్లా గవర్నర్ రవ్వ గీత, డైరెక్టర్ దాచేపల్లి సీతారాం, వైస్ ప్రెసిడెంట్ గార్లపాటి శ్రీనివాస్, అడిషనల్ సెక్రటరీ దొడ్డా మోహన్‌రావు, మంచాల విజయ్‌కుమార్, ఆర్యవైశ్య మిత్ర బృందం అధ్యక్షుడు దుబ్బ శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు. అలాగే, నన్నపునేనికి రాజస్తాన్ మార్వాడీ సమాజ్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఆదివారం భద్రకాళీ ఆలయం సమీపంలో కీర్తి గార్డెన్‌లో కార్పొరేటర్ సురేశ్‌జోషి ఆధ్వర్యంలో జరిగిన దివాలి స్నేహ మిలాన్ కార్యక్రమానికి నరేందర్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. మార్వాడీ సమాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించారు.



గిర్మాజీపేట: నన్నపునేనికి తీర్మాన ప్రతిని ఇస్తున్న వరంగల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న నన్నపునేని నరేందర్

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి..

కాశీబుగ్గ: తెలంగాణ రాష్ట్రం రాక ముందు.. వచ్చిన తర్వాత వరంగల్ తూర్పు నియోజకవర్గ అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్ కోరారు. 20వ డివిజన్ కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వర రంగనాథస్వామి ఆలయం ఎదుట మాజీ కార్పొరేటర్ బయ్యాస్వామి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ బహుజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బేతి రాజు ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో నన్నపునేని మెడలో గజమాల వేసి సన్మానించారు. అనంతరం బోనాలతో మహిళలు ఘన స్వాగతం పలికారు. ముఖ్య అతిథులుగా మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్యే దొనెపూడి రమేశ్‌బాబు, రాష్ట్ర హస్తకళల చైర్మన్ బొల్లం సంపత్‌కుమార్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ డాక్టర్ పోల నటరాజ్, సరోగసి బోర్డు సభ్యురాలు డాక్టర్ హరిరమాదేవి, శాప్ మాజీ డైరెక్టర్ రాజనాల శ్రీహరి హాజరయ్యారు. అనంతరం నన్నపునేని మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజలను పట్టించుకోకుండా కేవలం ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే అభ్యర్థులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వంచనగిరి, పర్వతగిరి నుంచి వచ్చిన వారికి మన సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఎండీ ఇక్బాల్, పెండ్యాల సోనుబాబు, క్యాతం రవీందర్, గోరంటల మనోహర్, వేముల నాగరాజు, బేతి రాజు, క్యాతం రంజిత్, పరికిరాల వంశీ, కోడారి రవి, చిమ్మని గోపి, సంతోష్, పల్లకొండ ప్రభాకర్, హరికుమార్, నూకల రాణి, గనిపాక సుధాకర్ పాల్గొన్నారు.

# నన్నపునేని గెలుపే లక్ష్యంగా ప్రచారం

- **ఇంటింటా సంక్షేమ పథకాలు వివరిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు**
- **గడపగడపకూ వెళ్లి పార్టీ మ్యానిఫెస్టోపై అవగాహన**
- **ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్‌ను మరోసారి ఆశీర్వదించాలని అభ్యర్థన**

గిర్మాజీపేట/కరీమాబాద్, నవంబర్ 26: వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఆదివారం మండిబజార్, నిజాంపూర్‌లోని 14-1, 14-2, 14-3, 14-4 బూత్ 100 ఓటర్ల ఇన్‌చార్జీలతో కలిసి ఇంటింటికీ డమ్మీ ఈవీఎంలతో వెళ్లి నాలుగో వరుస సంఖ్యలో ఉన్న కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా 25వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష మాట్లాడుతూ నన్నపునేని గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరం శ్రమిద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే, 26, 28, 33 డివిజన్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ వెళ్లి మ్యానిఫెస్టోపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 26వ డివిజన్ కార్పొరేటర్ బాలిన సురేశ్, ముష్కమల్ల సుధాకర్, 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన, బీఆర్ఎస్ నాయకులు కొలిపాక శ్రీనాథ్, శ్రీపతి శ్రీహరి, జన్ను శ్యామ్, మీరిపెల్లి వినయ్‌కుమార్, మంజుల, జెట్టి రాజ్‌కుమార్, బర్మా స్వామి, బాగల్ కల్యాణ్, జన్ను స్కైలాబ్ పాల్గొన్నారు. అలాగే, అండర్ రైల్వేగేట్ ప్రాంతంలోని కార్పొరేటర్లు పల్లం పద్మ, సిద్ధం రాజు, పోశాల పద్మ, గుండు చందన ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి బీఆర్ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను గెలిపించాలని కోరారు. అంతేకాకుండా బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతూ 40వ డివిజన్‌లో నాయకుడు కోరె కృష్ణ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి నన్నపునేనిని గెలిపించాలని కోరారు.

**ఇంటింటా విస్తృత ప్రచారం**

ఖిలావరంగల్/పోచమ్మమైదాన్/గిర్మాజీపేట: నన్నపునేని గెలుపు కోరుతూ 37, 38 డివిజన్ల కార్పొరేటర్లు వేల్పుగొండ సువర్ణ, బైరబోయిన ఉమ ఆధ్వర్యంలో ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విజయ్, రవి, ఉమేశ్, శ్రీనివాస్, వాసుదేవ్, మురళి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ కార్పొరేటర్ రామా తేజస్వి-శిరీష్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్‌తో కలిసి నన్నపునేనిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు వద్దిరాజు గణేశ్, దాచెపల్లి సీతారాంనాయక్, శివరాజ్, కిరణ్ పాల్గొన్నారు. 12వ డివిజన్‌లో కార్పొరేటర్ కావటి కవితా రాజుయాదవ్ ఆధ్వర్యంలో నమూనా బ్యాలెట్‌తో ప్రచారం చేశారు. 22వ డివిజన్‌లో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ఆధ్వర్యంలో, 21వ డివిజన్‌లో కార్పొరేటర్ ఎండీ పుర్ఖాన్ ఆధ్వర్యంలో గడపగడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు.



కరీమాబాద్: 40వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కరీమాబాద్: 32వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ పల్లం పద్మ



గిర్మాజీపేట: డమ్మీ ఈవీఎంతో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శిరీష, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



పోచమ్మమైదాన్: 24వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, కార్పొరేటర్ ఆకుతోట శిరీష్ ప్రచారం



ఖిలావరంగల్: పడమర కోటలో ప్రచారం చేస్తున్న ఉమ